Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
17-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 344

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ప్రాణాలు తీసిన అతివేగం ఏడుగురు మృతి

**రోడ్డుపై గుంతల్లోపడి అదుపుతప్పిన కారు**

**అదేవేగంతో వాగులోకి దూసుకెళ్లిన వాహనం**

**డ్రైవర్ తప్ప అందరూ అక్కడికక్కడే దుర్మరణం**

**మెదక్ జిల్లా ఉసిరికపల్లిలో ఘటన**



మెదక్,అక్టోబర్16(ఆర్ఎన్ఎ): జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు. ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు.

## కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

**సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం**

**కేబినేట్‌లోకి ఐదుగురు మంత్రులకు చోటు**

**ఓ మహిళా మంత్రికి అవకాశం ఇచ్చిన సిఎం**

**ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని డిజిపికి సిఎం ఆదేశాలు**

**సిఎం పదవి ముళ్ల కిరీటం లాంటిదన్న ఫరూక్ అబ్దుల్లా**



**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో



## జస్టిన్ ట్రూడో కారణంగా భారత్ - కెనడా మధ్య ఉద్రిక్తతలు

రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు

తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉంది

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడి



## హైడ్రాకు మరిన్ని అధికారులు దఖిలు

జిహెచ్ఎంసి చట్టంలోని పలు అధికారాలు బదిలీ

అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు ఇక నోటీసులు

హైడ్రా కమిషనర్ రంగనాధ్

2లో



## రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

**రేవంత్ తెచ్చిన అప్పు 10 నెలల్లో రూ.80,500 కోట్లు**

**ఇంత అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారు?**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న**

# టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల లక్ష్యం

### స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు

### వందలాది మంది యువతకు శిక్షణకు అవకాశం


### మొబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు.. టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు.

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు.. టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆసియాలోనే బిగ్గెస్ట్ టెక్ ఇవెంట్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ -2024 సదస్సును మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.

2లో



## హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

**టాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే**

**సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి**

**ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ**


**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్?లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్?మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఉచిత ఇసుక లక్ష్యం దెబ్బతినరాదు

**ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావద్దు**

**సామాన్యులకు భారం కాకుండా చూడాలి**

**మంత్రులకు సిఎం చంద్రబాబు వార్నింగ్**



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక విధానం లక్ష్యం నెరవేరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినా ఇసుక పొందడంలో ఇబ్బందులు పడటంతో పాటు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంత్రమండలి సమావేశంలో చంద్రబాబు ఇసుక విషయంలో సీరియస్ అయినట్లు తెలుస్తోంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచడంతో పాటు ఇంటి నిర్మాణంలో



## హర్యానా సిఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

**గవర్నర్ దాత్తాత్రేయను కలిసిన,సైనీ అమిత్ షా**

**నేడు సైనీ ప్రమాణ స్వీకారానికి బిజెపి నిర్ణయం**

## హైడ్రాకు మరిన్ని అధికారులు దఖలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించ బోతున్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి యథాతథ స్థితి కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలున్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

# హర్యానా సీఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ




(మొదటి పేజీ తరువాయి)

చండీగఢ్,అక్టోబర్16(ఆర్ఎన్ఎ): హర్యానాలో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరనుంది. ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీని రెండోసారి ముఖ్యమంత్రి కొనసాగించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం, ఇందుకు అనుగుణంగా బీజేపీ శాసనసభా పక్షం బుధవారం ఉదయం జరిపిన సమావేశంలో ఆయన పేరును ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఆ వెంటనే కేంద్ర పరిశీలకునిగా వెళ్లిన అమిత్‌షా, నయబ్ సింగ్ సైనీ రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. సైనీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సావిత్రి జిందాల్, దేవేంద్ర కద్యాన్, రాజేష్ దూన్‌లు కూడా గవర్నర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందంలో ఉన్నారు. దీనికి ముందు, పంచకులలో జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభా పక్ష నేతగా నయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్ విజ్‌లు సీఎం అభ్యర్థిగా సైనీ పేరును ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. దీంతో హర్యానా ముఖ్యమంత్రిగా రెండోసారి సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ గురువారంనాడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ఘనవిజయం సాధించింది. 90 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లు గెలుచుకుని మెజారిటీ మార్క్ (46)ను సునాయాసంగా దాటేసింది. కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది.

## ఉచిత ఇసుక లక్ష్యం దెబ్బతినరాదు

ఇసుక కొనుగోలు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడితే కొందరు దళారులు సామాన్య ప్రజలకు ఇసుకను భారంగా మార్చడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. పది రోజుల్లో మార్పు కనిపిం చాలని, నిజమైన లబ్దిదారుడికి ఉచిత ఇసుక పథకంతో ప్రయోజనం కలగాలని సీఎం పేర్కొన్నారు. ఇసుక రాష్ట్రం లో విరివిగా దొరకాలని, అన్ని అడ్డంకులు తొలగించి సామాన్య ప్రజలకు ఉచిత ఇసుక అందించి తీరాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక విధానాన్ని ప్రతిష్ఠంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో భాగంగా ఇసుక రీచ్‌ల నిర్వహణను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రతిపాదనకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. ఉచిత రీచ్‌లకు అదనంగా ప్రైవేటు రీచ్‌లనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. పేరు ఏదైనా... ప్రజలకు అవసరమైన ఇసుక, వారికి ఆమోదయోగ్యమైన ధరతో అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంది. అక్టోబర్ 11వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద ఇసుకపై సమీక్షించారు. ఈ సందర్భంగా గనుల శాఖ అధికారులు పలు ప్రతిపాదనలను సీఎం ముందుంచిన విషయం తెలిసిందే. రీచ్‌లను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడం వల్ల ఇసుక స్టాక్ పాయింట్ల పరిశీలన, నిరంతర, సరఫరా పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు కోరగా.. ఇసుక సరఫరా ధరను జిల్లా ఇసుక కమిటీలే నిర్ణయించేలా చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు తావులేకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. నిరంతర నిఘా, పర్యవేక్ష ణ ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వహణకు జిల్లాల వారీగా టెండర్ల ద్వారా ప్రైవేటు ఏజెన్సీలను ఎంపిక చేయనున్నట్లు తెలిసింది. ఇసుక లభ్యతను పెంచేందుకు ప్రైవేటు రీచ్‌లను ప్రారంభించాలని గనుల శాఖ ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు గనుల శాఖ నుంచి అనుమతి తీసుకొని సొంతంగా రీచ్‌లను ప్రారంభించి ఇసుక తవ్వకాలు చేపడతారు. ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ప్రస్తుతం ఇసుక రీచ్‌లు గనుల శాఖ నియంత్రణలో ఉన్నాయి. వర్షాకాలం కావడంతో రీచ్‌ల్లో తవ్వకాలు చేపట్టడం లేదు. త్వరలో తవ్వకాలు ప్రారంభించినప్పటికీ డిమాండ్‌కు సరిపడేంతగా ఇసుక అందుబాటులోకి రాదనే ఉద్దేశంతో ప్రైవేటు రీచ్‌ల ప్రతిపాదన తెస్తున్నట్లు గనుల శాఖ అధికారులు వివరించారు.

## రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రేవంత్ రెడ్డి గద్దె నెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. అప్పు చేయడమే తప్పు అన్నోళ్లను ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని.. ఎన్నికల హామీలు నెరవేర్చలేదని.. అలాంటప్పుడు అప్పు తెచ్చిన రూ.80 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకు ఆ మొత్తం ధారాదత్తం చేశారా? కమీషన్లకు కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేశామన్నారు. తెచ్చిన అప్పులతో దశాబ్దాల కష్టాలు తీర్చామన్నారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా ఇవ్వకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా.. నెలల పాటు జీతాలు ఇవ్వకుండా ఇన్ని వేల కోట్లు ఏం చేశారని నిలదీశారు. రాష్ట్రంలో సంపద సృష్టించే ప్రయత్నం చేయకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అప్పులు రాష్ట్ర భవిష్యత్ కే పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

## హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)




ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్??ల లంచ్?మోషన్ పిటిషన్‌ను అనుమతించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తెగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది.రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపేసేందుకు నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఫలితంగా తీర్పును రిజర్వు చేస్తూ న్యాయస్థానం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. మరోవైపు కేటాయించిన రాష్ట్రాల్లో చేరేందుకు డీఓపీటీ గడువు నేటితో తీరనుంది.జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి బెంచ్ పిటీషన్లను విచారించింది. కేంద్రం తరపున న్యాయవాది వాదిస్తూ ఏ అధికారి ఎక్కడ పని చేయాలో చెప్పే అధికారం కోర్టుకు లేదన్నారు. సివిల్ సర్వీస్ అధికారులు పూర్తిగా కేంద్రం అధీనంలో పనిచేస్తారని, ఈ మేరకు కేంద్రంలోని సీనియర్ అధికారులే వీరి పోస్టింగ్లలపై నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విచారణ సమయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారులు ప్రజా సేవ కోసమే ఉన్నారని, ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే పనిచేయాలని సూచించింది.

## కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్‌సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది.శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్ది సేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ఝళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపీల్స్-ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ సకీనా.. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారని సీఎం అన్నారు. అయితే.. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని.. ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జహీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

## టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల లక్ష్యం

అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు.మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని.. విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీనివల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున టీ్గ ÷బైర్, ఆప్టికల్ ్గ÷బైర్ నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో ్గ÷బైర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒదర్ గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని.. వాటిని తెలంగాణాకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. తంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకు వెళ్లారని గుర్తు చేశారు.

## జస్టిన్ ట్రూడో కారణంగా భారత్ - కెనడా మధ్య ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(ఆర్ఎన్ఎ): కెనడా-భారత్ మధ్య ఇటీవలి పరిణామాల తర్వాత, రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు త్వరలో ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, కెనడా నుంచి ప్రస్తుతం సంబంధాలు ఏ దిశలోనైనా ముందుకు సాగవచ్చనే సంకేతాలు అందాయి. కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో తండ్రి పిరె ఇలియట్ ట్రూడో కూడా గతంలో కెనడా ప్రధానిగా ఖలిస్థాన్ ఉగ్రవాదులకు ఊతమిచ్చారు. 300కుపైగా భారతీయ ప్రయాణికులతో కూడిన కనిష్క విమానాన్ని పేల్చటానికి ఉగ్రవాదులకు పరోక్షంగా దోహదం చేశారు. భారత్‌తో ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శించారు. ఇప్పుడు ట్రూడో కూడా అదే బాటలో నడుస్తున్నారు. భారత్‌పై ఆర్థిక ఆంక్షలకు సంబంధించి కెనడా విదేశాంగ మంత్రి మిలోనీ జోలీ మాట్లాడుతూ.. అంతా టేబుల్‌పైనే ఉందని.. అంటే కెనడా తన వైఖరిని భారత్ ముందు తెరిచి పెట్టిందని అన్నారు. మరోవైపు విదేశీ వ్యవహారాల నిపుణుడు రాజీవ్ డోగ్రా స్పందిస్తూ.. "కెనడాతో మా వాణిజ్య సంబంధాలు చాలా పెద్ద భూభాగంలో లేవని, కెనడా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, కెనడా ఎగుమతిదారులకు భారతదేశం కంటే ఎక్కువ నష్టం కలిగిస్తుంది." అని సమాధానమిచ్చారు. ట్రూడో ప్రభుత్వం భారత్‌పై ఎలాంటి ఆర్థిక ఆంక్షలు విధించాలని ప్రయత్నిస్తే, దాని పరిధి జీ7కి చేరుతుందని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ చెబుతున్నప్పటికీ, ప్రధాని మోడీని ఈ బృందంలో చేర్చిన విధానం వల్ల అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. సమ్మిట్‌లతో పాటు ఆహ్వానించడం వల్ల కెనడాకు ఏ భాగస్వామ్య దేశం మద్దతు ఉన్నట్లు అనిపించడం లేదు. ఆంక్షలు విధిస్తే అది కెనడా-భారత్ వాణిజ్య సంబంధాలకే పరిమితం అవుతుందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. తదుపరి వ్యూహంలో భాగంగా కెనడా అక్కడ విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను తగ్గించుకోవచ్చని, అయితే ఇప్పటికే సగానికి సగం తగ్గి ఇతర గమ్యస్థానాల వైపు వెళ్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దౌత్య అధికారుల సంఖ్యను తగ్గించినందున, కెనడాకు పరిమిత సంఖ్యలో వీసాలు జారీ చేయబడతాయనే భయం ఉంది. దీని వల్ల కెనడాలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల విషయంలో భారత్‌కు నష్టం వాటిల్లవచ్చు. కెనడా మంగళవారం వియన్నా సమావేశాన్ని ప్రస్తావించింది. అటువంటి పరిస్థితిలో అంతర్జాతీయ స్థాయిలో సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించవచ్చా అనేది ప్రశ్న. దీనికి సంబంధించి రాజీవ్ డోగ్రా మాట్లాడుతూ.. కెనడా స్వయంగా వియన్నా కన్వెన్షన్ నిబంధనలన్నింటినీ పక్కన పెట్టిందని చెప్పారు. ఎందుకంటే కన్వెన్షన్ ప్రకా.., దౌత్యవేత్తలకు రోగనిరోధక శక్తి ఉంటుంది. వారిని చట్టపరమైన ప్రక్రియలోకి లాగలేరు

## ప్రాణాలు తీసిన అతివేగం ఏడుగురు మృతి

ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో ప్రసవాలు

**జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):** క్షేత్ర స్థాయిలో కీలక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్‌సీల వైద్యులు, ఆశాలు, ఏఎన్ఎంలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వ్యాధిని గుర్తించి, చికిత్స అందించడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారు. గత సంవత్సరం రికార్డు ప్రకారం.. మొత్తం ప్రసవాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే 76.3% డెలివరీలు జరగడం సరికొత్త రికార్డు. అయితే.. గర్భిణులను కంటికి రెప్పలా కాపాడుతూ, వారిపై రూపాయి భారం పడకుండా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు జరిగేందుకు ఆశాలు, ఏఎన్ఎంలు చేస్తున్న కృషి గొప్పది. అయితే తాజాగా జగిత్యాల ప్రభుత్వాసుపత్రిలో ఒక్క రోజులోనే రికార్డు స్థాయిలో ప్రసవాలు చేశారు వైద్యులు. జగిత్యాల జిల్లా ప్రభుత్వ మాత శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 24 గంటల్లో 25 ప్రసవాలు చేశారు. ఈ నెల 15న జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో 25 ప్రసవాలు చేశారు డాక్టర్లు. వీటిలో.. 13 సాధారణ ప్రసవాలు, 12 సిజేరియన్ ప్రసవాలు చేశారు. అయితే.. దీనిపై వైద్యులకు ప్రశంసల వెల్లువెత్తాయి. జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఏకకాలంలో జరిగిన ప్రసవాల్లో వైద్యులు, నర్సులు రికార్డు సృష్టించారు. జరిగిన ప్రసవాల్లో తల్లి బిడ్డల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సాధారణ ప్రసవాలు చేయడంలో నర్సుల తోడ్పాటు ఎంతో ఉందని బాలింతల కుటుంబ సభ్యులు కొనియాడారు. ప్రసవాలు చేసిన వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు ప్రశంసలు జల్లు కురిపించారు.



## కంచి విశ్వవిద్యాలయంలో 86 మంది తెలంగాణ విద్యార్థులు

**స్వామీజీని దర్శించుకున్న ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కంచి లోని శ్రీ చంద్ర శేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయంలో వివిధ ఉన్నత స్థాయి కోర్సులలో ఈ విద్యా సంవత్సరం తెలంగాణా రాష్ట్రానికి చెందిన 86 మంది చేరారు. వివిధ కోర్సులలో చేరిన ఈ విద్యార్థినీ విద్యార్థులకు కంచి స్వామిజి శంకర విజయేంద్ర స్వరస్వతి ఆశీర్వచనాలు అందచేశారు. . రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ కంచి కామకోటి పీఠానికి వెళ్లి కంచి స్వామిజీ విజయేంద్ర సరస్వతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత విద్య సంవత్సరం కంచి విశ్వవిద్యాలయంలో చేరిన తెలంగాణా కు చెందిన 34 మహిళా విద్యార్థినులు, 52 మంది విద్యార్థులతో శైలజా రామయ్యర్ సమావేశమయ్యారు. కంచి విశ్వవిద్యాలయంలో భారతీయ సంస్కృతీ, ఇంజనీరింగ్, న్యాయ శాస్త్రం, ఆర్ట్స్, హ్యూమానిటీస్ తదితర విభాగాలలో ఈ విద్యార్థులు చేరారు. వివిధ కోర్సులలో చేరిన తమకు కంచి స్వామి శంకర విజయేంద్ర స్వరస్వతి ఆశీర్వచనాలు అందచేశారని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమైన ఈ విశ్వ విద్యాలయంలో అత్యంత నిష్ణాతులైన ఉత్తమ అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులు ఆమెకు తెలిపారు. అనంతరం, కంచి చిన్న స్వామి విజయేంద్ర సరస్వతి ని కలసి వారి ఆశీర్వచనం పొందిన ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, తెలంగాణా విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## నిరంతర సాధనతోనే నేరాల ఛేదన

**ఆధునికి సాంకేతికతను ఉపయోగించాలి**

**పోలీస్ డ్యూటీ మీట్‌లో డీజీపీ జితేందర్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిరంతరం నేర్చుకుంటూ, తప్పులు సరిదిద్దుకుంటూ, జాగ్రత్తలు పాటిస్తేనే నేరాల ఛేదన సాధ్యమవుతుందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలని అన్నారు. రాజేంద్రనగర్‌లోని పోలీసు అకాడమిలో తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మొదటి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో మొదటి పోలీసు డ్యూటీ మీట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పోలీసుల్లో బృంద స్ఫూర్తిని పెంచుతుందని తెలిపారు. అన్ని కేసులను సాంకేతిక ఆధారాలతో ఛేదించాలని సూచించారు. న్యాయం జరిగితేనే బాధితులకు పోలీసు వ్యవస్థపై నమ్మకం వస్తుందని చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా సీఎస్ శాంతి కుమారి హాజరయ్యారు. నేటి నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన 400 మంది పోలీసులు పాల్గొన్నారు. దైనందిన డ్యూటీలో భాగంగా కేసుల విచారణలు, మెలకువలపై ఇక్కడ పోటీలు ఏర్పాటు చేశారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ తదితరాలపై పోటీలున్నాయి. కేసుల ఛేదన, ఆధారాల సేకరణపై ఉన్నతాధికారులు సూచనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్ భగవత్, శిఖా గోయల్ సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యువతిపై అర్థరాత్రి అత్యాచారం కేసు

**ఆటో డ్రైవర్‌ను గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గచ్చిబౌలి ఠాణా పరిధిలో అర్ధరాత్రి యువతిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆటోడ్రైవర్ ప్రవీణ్‌ను లింగంపల్లి పరిధిలోని గోపీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరా దృశ్యాలు, ఫోన్ నంబర్ ఆధారంగా కేసును ఛేదించారు. నిందితుడి స్వగ్రామం నల్గొండ జిల్లా కేతేపల్లిగా గుర్తించారు. చెన్నైకి చెందిన ఓ యువతి(32) గచ్చిబౌలిలోని నానక్‌రాంగూడలో నివాసం ఉంటున్నారు. ఆమె ఓ ప్రైవేటు సంస్థలో ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల దసరా సెలవుల నేపథ్యంలో సొంతూరు వెళ్లిన యువతి సోమవారం అర్ధరాత్రి బస్సులో నగరానికి చేరుకున్నారు. నగర శివారు రామచంద్రాపురం దగ్గర రాత్రి 1.30 గంటలకు బస్సు దిగాక నానక్‌రాంగూడ వెళ్లేందుకు ఒక ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లేమార్గంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన రోడ్డులో ఉన్న మసీద్‌బండ కమాన్ వద్దకు రాగానే జనసంచారం లేకపోవడం చూసి డ్రైవర్ వాహనాన్ని పక్కకు నిలిపాడు. యువతి ప్రశ్నించేలోపే వెనుక సీటులోకి వచ్చాడు. ఆమె నోరునొక్కి దాడి చేశాడు. అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించగా మరోసారి దాడి చేశాడు. దీంతో తలకు గాయమైంది. ఆమె గట్టిగా కేకలు వేయడంతో దారిన వెళ్తున్న ఫుడ్ డెలివరీ బాయ్స్ గమనించి ఆటో దగ్గరికి వచ్చారు. ఈలోపు అతను యువతిని కిందకు తోసేసి వెంటనే పారిపోయాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు యువతిని భరోసా కేంద్రానికి తరలించారు. సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రైతులకు అనుకూలంగా ప్రభుత్వం

## అనేక నిర్ణయాలు తీసుకున్నామన్న కోమటిరెడ్డి

## దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద గతంలో బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చామన్నారు. ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు శుభవార్త లు చెప్పారు. నిడమనూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. ÷ూ॰ఃఅతోపాటు, నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. తన రాజకీయ గురువు జానారెడ్డే అని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోతనను నిలబెట్టింది జానారెడ్డి అని చెప్పుకొచ్చారు.12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి తన్ను ప్రోత్సహించారని అన్నారు. జానారెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.

## బిఆర్ఎస్ పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ఘనత

**సిఎం రేవంత్‌పై మాజీమంత్రి హరీష్ రావు వ్యంగ్యాస్త్రాలు**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన పథకాలను బంద్ చేయడమే కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని వ్యంగ్యంగా మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి మండిపడ్డారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు ఇష్టాగోష్టిగా విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో దసరా, బతుకమ్మ పండగల వేళ.. ఒక చీర కాదు.. రెండు చీరలు ఇస్తామన్నాని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పండగ వేళ.. అక్కచెల్లెమ్మలను నిరుత్సాహపరిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించి.. అవి ఇవ్వకుండా గుండు సున్నా చుట్టాడని విమర్శించారు. కేసీఆర్ కిట్ కంటే మంచి కిట్ ఇస్తామని చెప్పి.. పేద గర్భిణీలను సైతం మోసం చేశాడని చెప్పారు. ముదిరాజ్, గంగాపుత్రులంటే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నచూపు అని ఆయన ఆరోపించారు. ఆగస్ట్‌లో పోయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చిన పోయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రూ. 100 కోట్లు ఖర్చు చేస్తే.. ఈ రేవంత్ సర్కార్ చేప పిల్లల కోసం బడ్జెట్‌లో పెట్టింది.. కేవలం రూ .16 కోట్లు మాత్రమేనని మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. వర్షా కాలంలో చెరువులు నిండుకుండలా ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ చేప పిల్లల సగమే పోయాలంటున్నారని రేవంత్ రెడ్డి సర్కార్ వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పు అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ÷శివంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరి 10 మాసాలు దాటింది. అయితే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో ఈ సర్కార్ తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాగే తెలంగాణలో చెరువులు, నాలలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రా కారణంగా మధ్యతరగతి, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నేతల నిప్పులు చెరుగుతున్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుపై సైతం ఈ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు.. అధికార కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు.

## గత పదేళ్లలో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండి

**బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే ప్రయత్నం**

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే పనిలో పద్దారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీకి కొంత సమయం ఇచ్చే వాళ్ళమని, కానీ కేటీఆర్.. హరీష్ లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కనిపించడం లేదు.. ప్రతిపక్ష నాయకుడు ఎవరు అనేది అర్ధం అవ్వడం లేదని ఆయన అన్నారు. గత పదేళ్ల లో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండని, నేను ప్రతిపక్ష నేతగా ఉంటే.. నా వెంట ఉన్న ఆరుగురు ఎమ్మెల్సీలు లాక్కున్నారన్నారు. గంట సమయం ఇవ్వకుండా నా సెక్యూరిటీ.. బుల్లెట్ ప్రూఫ్ తీసేశారని, మళ్ళీ ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు షబ్బీర్ అలీ. 48 మంది ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులు చేసింది మీరు అని, తలసాని టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ప్రమాణం చేయించారన్నారు. అప్పుడు గుర్తు లేదా.. సిగ్గులేకుండా ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మా పార్టీ ఇప్పటి వరకు ఎప్పుడు అలా చేయలేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయంలో మైనార్టీలకు ఏం చేశారు, మైనార్టీలకు మెడికల్ కాలేజి ఇచ్చారా..? అని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలతో ఇండ్లు ఇచ్చేందుకు జీఓ ఇచ్చారని, సోషల్ మీడియా లో ఇందిరమ్మ కమిటీల పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేసే వాళ్లకు సిగ్గు శరం ఉండాలని, పిచ్చి మాటలు మాట్లాడకండన్నారు. మైనార్టీల కోసం183 సీట్ల లా కాలేజి ఇచ్చామని, 2 ఫార్మసీ కాలేజీలు ఇచ్చామన్నారు. కేసీఆర్ కాలేజీలు మూసేశారు.. మేము తెరిపించే పనిలో ఉన్నామన్నారు. కేటీఆర్.. హరీష్ లకు డీఎస్సీ ఎలా వేయాలి..? తెలుసా మీకు.. గ్రూప్ పరీక్షలు ఎలా పెట్టాలి అనేది తెలుసా..? మేము డీఎస్సీ..గ్రూప్ ఎలాంటి వివాదం లేకుండా వేస్తున్నాం..మీ కంటికి కనిపించడం లేదా..? అని షబ్బీర్ అలీ అన్నారు. అంతేకాకుండా..'తెలంగాణ నీ లూటీ చేసిన దొంగలు బీఆర్ఎస్ వాళ్ళు, దొంగల గురించి ఏం మాట్లాడాలి. గురుకులాల కి లాక్ లు వేయడం కరెక్ట్ కాదు. మూడేళ్లు కేసీఆర్ ఇవ్వలేదు బకాయిలు.

## ఎడిటోరియల్



# కులగణన కొత్త రాజకీయ ట్రెండ్

### ఆర్థిక స్థితిని వదిలి కులాల కుంపట్లు ఇదే బాటలో ప్రశాంత్ కిశోర్ అడుగులు

అన్ని పార్టీలు కులగణనే ఆధారం చేసుకుని రాజకీయాలు నెరపుతున్నాయి. దేశంలో కులాల కుంపట్లు రగిల్చి రాజకీయం చేయాలన్నదే అన్ని పార్టీల ఆలోచన. ఈ విషయంలో బిజెపి మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారు. కులాల చిచ్చుతో దేశంలో ఐక్యత దెబ్బతింటుందని బిజెపి హెచ్చరి స్తున్నది. అయినా ఇప్పుడు కులాల ఆధారంగా వారి జీవనస్థితిగతులను, ఆర్థిక స్థితిగుతులను లెక్క వేయలేం. నిజానికి ఆర్థిక స్థితిగతులు ఆధారంగాగణన జరగాలి. పేదలు, అత్యంత పేదలను గుర్తించాలి. అలా గుర్తించి వారిని పైకి తీసుకుని వచ్చేలా ప్రణాళికలు చేయాలి. కానీ ఏ రాజకీయ పార్టీ ఇందుకు సిద్దంగా లేదు. ఇలా చేస్తే ఓట్లు రావని వారి గట్టి నమ్మకం. అందుకే కాంగ్రెస్ కులగణనపై ఆధారపడి రాజకీయాలు చేస్తోంది. నితీశ్ కుమార్ కూడా ఇదే మూసధోరణిలో పోతున్నారు. కులగణను చేపట్టాలని ఆయన ఇంతకు ముందే నిర్ణయించారు. కొత్తగా జన్ సురాజ్ పార్టీ ప్రకటించిన ప్రశాంత్ కిశోర్ కూడా దీనినే నమ్ముకున్నారు. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. ప్రజాకర్షణవ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక పక్రియల విషయంలో 'జన్ సురాజ్' అనుసరించ బోయే విధానం భిన్నంగా ఉంటుందని ప్రకటించారు. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను

ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేద్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, వంటి నిర్ణయాలు ప్రకటించారు. ఇలాంటి విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం. ఎందుకంటే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ఉద్యమ సమయంలో ప్రకటించి, ప్రజలను మోసం చేసిన కెసిఆర్‌ను చూశాం. అలా దళితులు, అణగారిన వర్గాలను ఆకట్టుకునే క్రమంలో తాయిలాలు ఇస్తున్నారు. ఇప్పుడు కులగణన కూడా ఇలాంటిదే. దీనిని చేపట్టి ఏం చేస్తారన్నది చెప్పడం లేదు. మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ ఇచ్చారు. ఇదంతా ఓట్ల రాజకీయమన్నది వేరుగా చెప్పిల్సిన పనిలేదు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు తేగలనని కొన్ని లెక్కలు చూపారు. ఇది సహజంగానే కొందరికి బాగా నచ్చడంతో కరెక్ట్ అని అంటున్నారు. ఇప్పటికైతే ఆయన చుట్టూచేరిన వారు కూడా దీనిని నమ్ముతున్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జన్‌సురాజ్ పార్టీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని నమ్మ బలుకుతున్నారు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ఉన్న పార్టీల మీద కొంత అసంతృప్తి, వ్యతిరేకత ఉంటుంది. అలా బీహార్‌లోనూ పరిస్థితులు ఉన్నాయి. అయితే పికె అధికారంలోకి రావడం అంత సులువు అని చెప్పడానికి లేదు.

# మోడీ తిరోగమన నిర్ణయాలు!



దేశంలో తిరోగమన రాజకీయాలను మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ గురివింద సామెతలా..తన తప్పులను పక్కన పెట్టి ఎదుటి పక్షాలను విమర్శిస్తూ పోతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రజలను విడిచి పాలన సాగిస్తున్న ఏకైక పార్టీకి మోడీ నాయకత్వం వహిస్తున్నారు. అయితే తమకుతాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నామని, మంచి పాలన అందిస్తున్నామని చంకలు గుద్దుకుంటున్నారు. ధరల పెరుగుదుల, రూపాయి విలువ పడిపోవడం, పెట్రో ధరలు పెరగడం, బంగారం ధరలు పెరగడం, సిమెంట్ ధరలు పెరగడం, కూరగాయల ధరలు పెరగడం, నిత్యాసవర ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణాలు అందుబాటులో లేకపోవడం వంటివన్నీ మోడీ సాధించిన విజయాలుగా చెప్పుకోవాలి. ఇవన్నీ మరచి తెలంగాణలో రుణమాఫీ కాలేదని ఆరోపణలు చేయడం దారుణం కాక మరోటి కాదు. కరోనాలో లక్షల మంది చనిపోతే పట్టించుకోని దౌర్భాగ్యం చూశాం. చనిపో యిన కుటుంబాల లెక్కలను తక్కువ చేసిన వైనం చూశాం. మోడీ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగం పెరుగు తోంది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉన్న పరిశ్రమలను తెగనమ్ముతున్నారు. రూపాయి విలువ పడి పోవడంతో అంతర్జాతీయంగా మారకం ధరలు పెరిగాయి. వంటనూనెల ధరలు పెరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమ్యలే తప్ప పరిష్కార మార్గాలు కనపించడం లేదు. అందుకే మోడీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏదో చేస్తార్న భ్రమలు తొలగిపోతున్నాయి. పదేళ్లలో చేయలేని వారు మరో ఐదేళ్లలో చేస్తారన్న ఆశలు లేవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. జిఎస్టీ భారం అంతా ఇంతా అని చెప్పడానికి లేదు. కాబూలీవాలా లాగా నెలకు ఎంత జిఎస్టీ వసూళ్లు పెరిగాయన్న లెక్కలు చూసుకుని మురిసి పోతున్నారు. జిఎస్టీ భారం తలకు మించి కావడంతో దానిని కట్టకుండా ఎగవేద్దామన్న ధోరణిలో వ్యాపారాలు సాగుతున్నాయి. అందుకే ఏదైనా వస్తువుతు కొనుగోలు చేస్తే జిఎస్టీతోనా...లేకుండానా అని వ్యాపారులు అడుగుతున్నారు. దీనిని గుర్తించకుండా గుడ్డిగా జిఎస్టీ అమలు చేస్తున్న తీరు ఆక్షేపణీయం. అందుకే మోడీ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాల కారనంగా ప్రజలు ప్రత్యమ్నాయం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుంటోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇవ్వడం వెనక ప్రజల్లో ఉన్న ఆగ్రహావేశాలు గుర్తించడం లేదు. ఇప్పుడు హర్యానా,కాశ్మీర్‌లలో కూడా బిజెపి వ్యతిరేకత కానవస్తోంది. బీహార్‌లో కండువాలు మారుస్తున్న నితీశ్ కుమార్ తీరుపైనా వ్యతిరేకత పెరుగుతోంది. మహారాష్ట్రలోనూ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ప్రజలు హిందుత్వ ఒక్కటే కోరుకోవడం లేదు. దానితో పాటు బతకాడానికి అవసరమైన పరిస్థితులు కావాలని చూస్తున్నారు. అవన్నీ లేనప్పుడు హిందుత్వ అన్నం పెట్టదని పాలకులు గుర్తించాలి. ఇవన్నీ ఆసరాగా చేసుకుని విపక్షాలు ఏకమవుతున్నాయి. అలాగే ఒక్కో రాష్ట్రంలో ఉన్న పార్టీలకు తోడు కొత్త పార్టీలు పుట్టుకుని వస్తున్నాయి. బీహరా రాజకీయాలను తీసుకుంటే అక్కడ నితీశ్‌తో కలసి అధికారంలో ఉన్న బిజెపి పెద్దగా ఏమీ చేయలేకపోతున్నది. దీంతో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీతో ఆశలు కల్పిస్తున్నారు. ప్రచారకర్తగా, సలహాదారుగా ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసం తో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉందని


ప్రకటించుకున్నారు. ఇదంతా ఓ రకంగా చెప్పాలంటే నితీశ్, బిజెపి కూటమి వైఫల్యమనే చెప్పాలి. ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. అంటే ప్రజలు మద్యాన్ని కోరుకుంటున్నారు కానీ, నిషేధం కాదని గ్రహించాడు. ఓట్ల కోసం ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు అందరూ అవలంబిస్తున్నారు. బిహార్‌లో మద్యనిషేధం అమలు మీద భిన్నాభి ప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటు న్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు.

బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని విమర్శలు సైతం పీకే చేశారు. అంటే బీహార్‌కు పెద్దగా కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నది గమనించవచ్చు. అలా ఏ ఇతర రాష్ట్రానికి కూడా పెద్దగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణకు దమ్మిడీ ఇవ్వడం లేదు కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కర్నాటకలో అక్రమాలకు పాల్పడి అధికారం కోల్పోయాక ఇప్పుడు అక్కడ మళ్లీ అధికారం కోసం కుత్సిత రాజకీయాలు మొదలు పెట్టారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఎంతోకాలం సహించరు. ప్రజలకు మేలు చేయని నిర్ణయాలను స్వాగతించరని మోడీ ద్వయం ఎంత త్వరగా గుర్తిస్తే..దేశానికి అంత మంచిది.

---

కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తం చేసామని ప్రధాని మోడీ గత దశాబ్ద కాలంగా పదేపదే ప్రకటి స్తున్నారు. దేశం ఆర్థిక అభివృద్దిలో దూసుకుని పోతోందని అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. వీటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అంత్యోదయ అన్నయోజన కింద సరఫరా చేసే ఉచిత బియ్యం పథకాన్ని వచ్చే డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే పేదరికం ఉన్నట్లా లేనట్లా అన్నది గమనించాలి. ధరలు దాడులు చేస్తుంటే.. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ధరలను అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ధాన్యం రాశులు కుప్పలుతెప్పలుగా మూలుగుతున్నా బియ్యం ధరలు అదుపు కావడం లేదు. కూరగయాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పప్పులు, ఉల్లిగడ్డలు, నూనెల ధరలు కూడా అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విషయంలో కేంద్రం కనీసంగా అయినా రాష్ట్రాలతో మాట్లాడడం లేదు. ఎంతసేపు రాజకీయాలు, ఎన్నికల గొడవ తప్ప ప్రజల అవస్థలు పట్టడం లేదు. రాజకీయ అవినీతి కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అలాగే రాజకీయ నాయకుల ఎన్నికైతే మరో ఐదేళ్ల అధికారం కోసం మాత్రమే ఓటుబ్యాంక్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్మ్‌ల కాలాన్ని పరిగణించాలి. దానిని కూడా నాలుగేళ్లకే కుదించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తేనే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 77 ఏళ్ల స్వాతంత్య్రోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. గ్రామస్థాయిలో నిలదీతలను

# రాజకీయ సంస్కరణలతోనే సురాజ్యం సాధ్యం



అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాల్లో మార్పులు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ద విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. అందుకు తగ్గ కఠిన శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ద వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. ఈ క్రమంలో రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచాలి. జనాభా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలి. పాలకుల్లో మార్పులు రావడం లేదు కనుక ప్రజల్లో చైతన్యం రావాలి. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఇలా చేయడం వల్ల కొందరే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారు. ఐదేళ్ల కాలానికి ప్రజలు అలవర్చుకోవాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. వారి కుటుంబాలను యావత్తూ రాజకీయాల్లోకి దింపి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలాగే ఒక్కచోట నుంచి పోటీ చేసేలా కూడా మార్పులు రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. దీనిపై ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప వారు ప్రజల సమస్యలను చర్చించారు.కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించావాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది.

# రౌండ్ టేబుల్ సమావేశం

## పెండింగ్ స్కాలర్షిప్ ఇస్ రాయిబర్స్మెంట్ విడుదల చేయాలి. వక్తల డిమాండ్

## ఖమ్మంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం,

## ఖమ్మం కేంద్రంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని, విద్యా రంగంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్ షిప్ %ఀ% ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఆర్జెసి కృష్ణ లు లు డిమాండ్ చేశారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ బకాయిలు 2500 కోట్ల రూపాయలు, రియంబర్స్మెంట్ 4000కోట్లకు పైగా బకాయిలు విడుదల చేయకుండా జప్యం చేస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల పట్ల ప్రభుత్వ అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంటే ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలోని ఎక్కువమంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మూడు రోజుల నుండి నిరవధిక బంద్ చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం కలువపోవడం వల్ల విద్యా శాఖలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని వెంటనే కేటాయించాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సిఎం దృష్టి పెట్టడంలేదని విద్యా రంగం సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు మూడు రోజుల నుండి కళాశాలలు బంద్ ఉండటంతో ఇంటి వద్దే ఉండే పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చించకుండా మౌనంగా ఉండటం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని కారణంగా నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వారు విద్యారంగం పట్ల అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ 18న పెద్ద ఎత్తున ఛలో కలెక్టరేట్, దశల వారిగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఖమ్మం జిల్లా వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నాయకులు కోట అప్పిరెడ్డి, మోహన్ రెడ్డి, కిరణ్ శౌరి, నవీన్, బొమ్మ సత్య ప్రసాద్, డేర్ కిరణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ లు ప్రసంగించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు టి లక్ష్మణ్, ప్రవీణ్ ,సుధాకర్, రాజు, సాయి, మన్సూర్, చంద్రశేఖర్ , పృథ్వీ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏఈకి విన్నవించిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్


**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ఏఈ సుధాకర్ ను కోరారు. ఈ మేరకు బుధవారం పలు బస్తీలలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫారాలు, పోల్స్, కరెంటు తీగల గురించి బీఆర్ఎస్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ బస్తీలలో సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలకు ముందు వేసిన స్తంభాలు శిథిలావస్థకు చేరి గాలి వచ్చినా, వాన వచ్చినా ప్రమాదకరంగా పడిపోయే విధంగా ఉన్న స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని చెప్పి అదే విధంగా ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు తీగ తెగి ఇళ్ల పైన పడటం జరుగుతుందని, కొన్ని సంవత్సరాల క్రితం వేసిన తీగలను మార్చాలని చెప్పి అదేవిధంగా రోడ్డు మధ్యలో స్తంభాలు ఉండి రావడానికి, పోవడానికి ఇబ్బందికరంగా మారడంతో ఆ స్తంభాలను రోడ్డు మధ్యలో నుంచి ఒక వైపుకు మార్చాలని అన్నారు. అదే విధంగా బస్తీ ఏర్పడక ముందు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవి ఇప్పుడు ఇళ్ల మధ్యలోనే ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని బస్తీ చివరిలో నిర్మానుష్య ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ఏఈ సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెంకటేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన చైర్మెన్ హేమలత రాజు గౌడ్ ని సన్మానించిన గౌడ సంఘ సంభ్యులు

### శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దంపతులు





**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో వున్న శ్రీ సురామాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ దంపతులు,తుక్కుగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ హేమలత రాజు గౌడ్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన సందర్భంగా తుక్కుగూడ గ్రామ గౌడ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు గొంతుకగా స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కరించే విధంగా అన్ని విధాలుగా ముందుంటానని హేమలత రాజు గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ గ్రామ గౌడ సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వాయుగుండంతో తెలంగాణకు అలర్ట్

### నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్) :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వాతావరణ కేంద్ర అంచనాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలను ప్రజలను అలర్ట్ చేసింది. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను అప్రమత్తం చేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాలకు భారీ నుండి అతిభారీ వర్షసూచన ఉన్నట్లు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఎ÷లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. భారీ వర్షాలు కురిసే అశకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అలర్ట్ చేసింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం రంగంలోకి దింపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం చెన్నైకి 280 కి.మీ, పుదుచ్చేరికి 320 కి.మీ, నెల్లూరుకి 370కి.మీ దూరంలో కేంద్రీకృతమై.. పశ్చిమ వాయువ్య దిశగా 15కిమీ వేగంతో కదులుతున్నట్లు వెల్లడించింది.





## తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

### మున్సిపల్ వైస్ చైర్మెన్ కే.నరేందర్‌రెడ్డి

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : మణికొండ మున్సిపాలిటీలో తడి పొడి చెత్తను వేరు చేసి ఇస్తే వర్మీ కంపోస్ట్ పద్ధతిలో ఎరువులను తయారు చేయడానికి వీలు కలుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మెన్ కే.నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పట్టినాగులపల్లిలోని చెత్త డంపింగ్ యార్డ్ ను తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తూ కంపోస్ట్ ఎరువుగా తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కేంద్రాన్ని త్వరలో అందుబాటులో తేవడానికి పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ సంపత్, రవి కాంత్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్ల యోధులు అండర్ 19 లో సత్తాచాటిన జై భవాని వ్యాయామశాల జాజాల తనిష్క్ యాదవ్






**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ఎంజిఐఎఫ్ హై స్కూల్, కళాశాల గేమ్స్ అండర్ 19 ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరంలోని పురానాపూల్ వీరాభిమన్యు వ్యాయామశాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 32 జిల్లాల్లో శిక్షణ పొందిన మల్ల యోధులు అండర్ 19 లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ స్టైల్, విభాగాలలో రెజ్లింగ్ మూడు రోజులపాటు టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మల్లయుద్ధంలో గెలుపొందిన వారికి నేషనల్ ఢిల్లీలో ఈ నెల 23 వ తేదీన రగబోయే టోర్నమెంటుకు వీరిని ఎంపిక చేశారు.

**స్టేట్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్.....**

శంషాబాద్ జై భవాని వ్యాయామశాల అర్జున్ యాదవ్ జై హింద్ యాదవ్ ల ప్రాక్టీస్ లో 70 కిలోల విభాగంలో జాజాల తనిష్క్ యాదవ్ మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా జై భవాని వ్యాయామశాల నిర్వాహకులు అర్జున్ యాదవ్. జైహింద్ యాదవ్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు తగిన ప్రోత్సాహలిచ్చి ఆర్థికంగా, ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. .

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేష్, నిఖిల్ ఇద్దరు స్నేహితులు సన్ సిటీ నుంచి టిప్పుఖాన్ బ్రిడ్జ్ నుంచి టీఎస్ 13 ఈఎక్స్ 2307 వాహనం మీద వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ వెనుకాల కూర్చొన్న మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. నిఖిలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్తగూడ గ్రామ శివారులో వృద్ధ దంపతుల దారుణ హత్య

**ఘటన స్థలాన్ని పరిశీలించిన మహేశ్వరం ఏ సి పి లక్ష్మికాంతరెడ్డి**

**నిందితుల కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బలగాలు**

**వృద్ధ దంపతులను హత్య చేయడానికి ఒడిగట్టిందేవరు.....?**

**త్వరలోనే నిందితులను అదుపులో తీసుకుంటాం ఏసీపీ లక్ష్మీకాంత రెడ్డి**







**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగూడెం గ్రామం శివారులో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో దంపతులు దారుణ హత్య సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది. నాగర్ కర్నూలు జిల్లా ముష్టి పెల్లికి చెందిన మనోహర్ రావు వ్యవసాయ భూమి కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగూడ గ్రామ శివారులో ఉండి జీవనం కొనసాగిస్తున్నారు. ఉషయ్య (55) శాంతమ్మ (50) మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు వృద్ధ దంపతులను అతి కిరాతకంగా నరికి హత్య చేసారు .సంఘటనా స్థలాన్ని చేరుకున్న కందుకూరు పోలీసులు క్లూస్ టీమ్స్ డాగ్ కాడ్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి కొత్తగూడెం శివారులో మనోహర్ రావు మామిడి తోట వద్ద నాగర్ కర్నూల్ జిల్లా ముష్టిపల్లి గ్రామానికి చెందిన దంపతులు వ్యవసాయ పని చేస్తూ ఉండేవారు బుధవారం ఉదయం ఫోన్ చేస్తే లేపకపోవడంతో చుట్టుపక్కల వాళ్లకు తెలపడంతో యజమాని మనోహర్ రావు ఫిర్యాదు మేరకు వచ్చి చూస్తే దారుణంగా మృతి చెందినట్టు కనిపించడంతో కందుకూరు పోలీసుల వాళ్ళకి సమాచారం అందించారు .. ఉషయ్య శాంతమ్మ ఇద్దరూ దారుణంగా హత్యకు గురైనట్టు నిర్ధారించారు రాత్రి ఎవరు అనుమానితులు వచ్చి వెళ్లినట్టు పాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది దీనికి సంబంధించి క్లూస్ టీం డాక్స్ కార్డు ఆధారంగా తనిఖీలు చేపట్టామన్నారు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి నుంచి ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి.





# పలించిన కె ఎల్ ఆర్ కృషి మహేశ్వరం రోడ్లకు మహర్దశ

**మహేశ్వరం నియోజకవర్గంలో రోడ్లకు రూ.17 కోట్లు మంజూరు**

**(మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మా రెడ్డి కృషి ఫలించిందని అన్నారు మహేశ్వరం నియోజకవర్గానికి గ్రామీణ రోడ్లకు (కన్స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్, సి ఆర్ ఆర్ ) రూ. 17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కె ఎల్ ఆర్ హర్షం వ్యక్తం చేశారు.మహేశ్వరం, కందుకూరు మండలాల్లో బీటీ, రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల మరమ్మతులకు ఈ నిధులు వియోగిస్తామని కిచ్చెన్న తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు సీతక్క, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు లక్ష్మారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రభుత్వ పెద్దలను కలిసి గతంలో వినతిపత్రాలు అందజేశామన్నారు.ఫోర్త్ సిటీ,ఫార్మా,మెట్రో కారిడార్, హెల్త్ మరియు ఎడ్యుకేషన్ హాబ్ లతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతున్న తరుణంలో రోడ్ల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం హర్షనీయమని కేఎల్ఆర్ తెలిపారు. ఇప్పటికే ఫాక్స్ కాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకూ పెద్ద పీట వేస్తుందని కె ఎల్ ఆర్ తెలిపారు.

# బిసి కులగణను స్వాగతిస్తున్నాం

**కాంగ్రెస్ మంచి పనులు చేస్తోందన్న కోదండరామ్**

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బీసీ కులగణన పారదర్శకంగా జరిపి, దీని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం కోరారు. నాంపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కులగణనను తాము స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ పోయిందో తెలియదన్నారు. ప్రజల మధ్య సమగ్ర కుటుంబ సర్వే పెట్టలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన పథకాలు, ప్రాజెక్టులను ఇప్పుడు విమర్శిస్తోంది.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల హాస్టల్ ల అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయింది. ఆరోగ్య శ్రీ, స్టూడెంట్స్ ఫీజుల బకాయిలు , ఉద్యోగుల డీఏలు గత ప్రభుత్వం నుంచే పెండింగ్‌లో ఉన్నాయి. మూసీ ప్రక్షాళన అద్భుతమైన కార్యక్రమం.ఆర్ఓఆర్ బిల్లుపైన అధ్యయనం చేస్తున్నం. నదులు, చెరువుల పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ దక్కాలి. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటాం అని కోదండరాం అన్నారు.

# గుండెపోటుతో చిన్నారి మృతి

**కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు**

**కరీంనగర్,(క్రైమ్ మిర్రర్):** కరీంనగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కళ్లెదుటే ఐదేళ్ల చిన్నారి గుండెపోటుకు గురై విగతజీవిలా పడిపోయింది. ఈ దృశ్యం చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర య్యారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన రాజు, జమున దంపతులకు ఉక్కులు(5) అనే కుమార్తె ఉంది. ఏకైక సంతానం కావడంతో బాలికను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. అయితే ఎప్పటిలాగానే మంగళవారం ఉదయం నిద్రలేచిన బాలిక కాసేపు ఆడుకుంది. కాసేపటి తర్వాత తనకు కళ్లు తిరుతున్నాయనే విషయాన్ని తల్లికి తెలియజేసింది. అయితే బాలికను తల్లి జమున స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడి వైద్యులు పరీక్షించి వెంటనే హన్మకొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు.

# తుక్కుగూడలో విశిష్ట మల్టి స్పెషల్ హాస్పిటల్ ప్రారంభం

**ముఖ్య అతిదులుగా విచ్చేసిన ఎంపీ కొండవిశ్వశ్వర్ రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి హాస్పిటల్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శ్రీరాములు యాదవ్ హాస్పటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే రోగులకు మంచి నాణ్యమైన వైద్యాన్ని అందించలని, పెదకుటుంబాల రోగులకు సరైన చికిత్సను అందించి వారికీ సహకరించాలని ఉచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ స్థానిక కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, రాజమోని రాజు ముదిరాజ్,జపాల భావన సుధాకర్,బాకీ విలాస్,బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, శ్రీధర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్,లవ కుమార్,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో ఎపికి ఐఎఎస్ అధికారులు

**ఇన్‌చార్జులను నియమించిన తెలంగాణ ప్రభుత్వం**

**జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరిదికి అదనపు బాధ్యతలు**



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఛార్జిలను నియమించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్ అయ్యారు. టూరిజంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా ఇలంబరిది, పురావస్తు శాఖ డైరెక్టర్‌గా ఎన్. శ్రీధర్, విద్యుత్ శాఖ కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టియానా, ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా శ్రీదేవి ఇన్ ఛార్జ్‌లుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వారు ఏపీకి వెళ్లాలంటూ డీవోపీ ఆదేశాలు జారీ చేసింది. అయితే తమను తెలంగాణలోనే కొనసాగించాలంటూ వారంతా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. డీవోపీ ఆదేశాలు తప్పక పాటించాలంటూ సదరు ఐఏఎస్ అధికారులకు క్యాట్ స్పష్టం చేసింది. దీంతో వారంతా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా క్యాట్ ఆదేశాలను పాటించాల్సిందేనంటూ హైకోర్టు క్లియర్ చేస్తూ ఆదేశించింది. ఈ నేపథ్యంలో సదరు ఐఏఎస్ అధికారులంతా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లారు. దీంతో తెలంగాణలో సదరు ఐఏఎస్ అధికారులు నిర్వహిస్తున్న కీలక శాఖలకు ఇన్ ఛార్జ్‌లుగా ప్రభుత్వం నియమించింది.

# అప్పులు చేసి ఏం చేశామనా...!

**ఇదిగో లెక్కలు చూసుకోండి**

**డిప్యూటి సిఎం కార్యాలయం వివరణ**



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.49వేల కోట్లకు పైగా రుణాలు తీసుకోవడంతో పాటు, రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలు చెల్లించినట్టు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా అంటూ కెటిఆర్ చేసిన ఆరోపణలను డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తిప్పికొట్టారు. డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు 15 వరకు వివరాలు వెల్లడించింది. అక్టోబరు 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు మొత్తం రూ.49,618 కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదే సమయంలో పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయతీలు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, స్కాలర్ షిప్‌లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

# అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

## మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు

## మంత్రి కేటీఆర్ ఆరోపణలకు మంత్రి సీతక్క కౌంటర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టుల పేరుతో అందినకాడికి అప్పులు తీసుకున్నారు. ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయటపెట్టింది. అసెంబ్లీ సాక్షిగా అన్ని వివరాలను ప్రజల ముందు ఉంచింది. అధిక అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో కూడా వివరించింది. అయినా కూడా తాము మ్యానేజ్ చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేసింది. అయితే, 10 నెలల కాంగ్రెస్ పాలనలో రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసినట్టు మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇవ్వడంతో రాష్ట్ర అప్పులపై మరోసారి చర్చ జరుగుతోంది.రేవంత్ కుర్చీ ఎక్కిన రోజు నుండి తెచ్చిన మొత్తం అప్పులు 80,500 కోట్లు అని, 10 నెలల్లో ఇదో రికార్డ్ అని విమర్శించారు కేటీఆర్. అప్పు తప్పు అన్నోళ్లని ఇప్పుడు దేనితో కొట్టాలని సెటైర్లు వేశారు."ఎన్నికల హామీలేవీ తీర్చలేదు. ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు. మరి ముఖ్యమంత్రి తెస్తున్న అప్పు ఏమైనట్టు? 80 వేల కోట్ల ధనం ఎవరి జేబులోకి వెళ్లినట్టు? బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా? కమిషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అప్పు శుద్ధ తప్పు అని ప్రచారంలో ఊదరగొట్టి అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడటమేంటి? బీఆర్ఎస్ హయాంలో అప్పులు తీసుకుని ప్రాజెక్టులు కట్టాం. ప్రతి పైసాతో మౌలిక సదుపాయాలు పెంచాం. తీసుకున్న రుణంతో దశాబ్దాల కష్టాలు తీర్చాం" అని అన్నారు కేటీఆర్. కానీ, రేవంత్ రెడ్డి తెస్తున్న అప్పుల



అడ్రస్ ఎక్కడుందని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా వేయకుండా, కొత్త ప్రాజెక్టు కట్టకుండా, నెలలపాటు జీతాలు ఇవ్వకుండా, ఇన్ని వేలకోట్లు ఏమైనట్టు? ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరం, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదం అంటూ విమర్శించారు. అప్పులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు మంత్రి సీతక్క. "తొమ్మిదన్నరేళ్లలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది ఎవరు? అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు? మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతిరోజు టంచన్‌గా రూ.207 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అంటే ప్రతి నెలా సగటున రూ.6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుంది. అప్పుల అప్పారావు లాగా అందిన కాడల్లా అప్పులు చేసి, రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలి" అంటూ కౌంటర్ ఇచ్చారు సీతక్క. అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల బకాయిలను చెల్లించలేదని, చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. 5 వేలకోట్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచుల బకాయిలు, విద్యుత్ సంస్థలకు, ఆర్టీసీకి, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్, ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి ఇప్పుడు బుకాయిస్తే ఏలా అని ప్రశ్నించారు."మీ నిర్వాకంతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఈ 10 నెలల కాలంలో 18 వేలకోట్ల పంట రుణాలను ప్రజా ప్రభుత్వం మాఫీ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల వంటింటి భారం దించేందుకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తి శాం. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు, ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది" అంటూ మండిపడ్డారు సీతక్క.

## ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

### పెట్రోల్ ట్యాంకర్ పేలి 100 మంది మృతి

**జిగావా,(క్రైమ్ మిర్రర్):** ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 100 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఉత్తర జిగావా రాష్ట్రంలో రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడింది. అయితే సమీపంలో ఉన్న స్థానికులకు ఈ సమాచారం తెలిసింది. రోడ్డుపై పడిన ఇంధనాన్ని సేకరించే పనిలో ఉండగా హఠాత్తుగా మంటలు అంటుకుని ట్యాంకర్ పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడింది. ప్రజలు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో భారీగా ప్రాణనష్టం జరిగిందని అధికారులు చెప్పారు.

## మందుబాబులకు అందుబాటులోకి కొత్త లిక్కర్ విధానం

### పలు బ్రాండ్ల మందు అందుబాటులోకి ..

### హర్షం వ్యక్తం చేస్తున్న మందుప్రియులు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో మందుబాబులు ఎన్నాళ్లనుంచో కొనసాగుతున్న ఎదురుచూపులకు తెరపడింది. నూతన మద్యం పాలసీ అమలులోకి రావటంతో కొన్ని ఉద్రిక్త పరిస్థితుల తర్వాత కొత్తగా ప్రైవేటు వ్యక్తులు వేలంలో దక్కించుకున్న లిక్కర్ షాపులు మందుబాబులకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చాయి. దీంతో షాపుల యజమానులు వారానికి సరిపడా స్టాక్ ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. ప్రస్తుతం కొత్త లిక్కర్ షాపులు ఏపీ వ్యాప్తంగా పెట్టిన ఆర్డర్ల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎక్కువ రేటుకు అన్ బ్రాండెడ్ లిక్కర్ తాగిన మందుబాబులు ప్రస్తుతం అన్ని బ్రాండ్ల మందు అందుబాటులోకి రావటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో పక్క చంద్రబాబు సర్కార్ సైతం కొత్త మద్యం పాలసీ ద్వారా ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగంలో లిక్కర్ షాపుల లైసెన్సులు, అమ్మకాల రూపంలో రూ.20,000 కోట్లు ఆదాయంగా పొందనుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 3396 షాపుల వేలం కోసం దరఖాస్తుల రుసుము రూపంలో రూ.1,800 కోట్లను వసూలు చేసిందని వెల్లడైంది. గత ఏడాది లిక్కర్ అమ్మకాలతో రూ.30 వేల కోట్లు వచ్చాయి. ఇదే క్రమంలో ఏపీ సర్కార్ మద్యం అమ్మకాలపై 2 శాతం డ్రగ్ రీహ్యాబిలిటేషన్ సెస్ విధించాలని నిర్ణయించింది. ఇది మద్యం ప్రియులపై అదనపు భారంగా ఉండగా దీని ద్వారా మరో రూ.100 కోట్లు ప్రభుత్వానికి ఆదాయంగా రానుందని తెలుస్తోంది. ఇప్పటికే రౌండ్ ఆఫ్ చార్జీల రూల్స్ కొంత విమర్శలను అందుకుంటున్న సమయంలో సెస్ గురించి ఏపీ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు తెరచి ఉంచేందుకు వీలు కల్పించింది. ఇదే క్రమంలో డిజిటల్ చెల్లింపులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావటంపై ఉండి ఎంఎల్ఏ రఘురామ కృష్ణ రాజు సైతం హర్షం వ్యక్తం చేశారు.

## తిరుమలలో ఎడతెరిపి లేని వర్షం

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. వాయవ్య దిశగా గంటకు 10 కిలో మీటర్ల వేగంతో కదులుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. గురువారం తెల్లవారు జామున చెన్నై, నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో దక్షిణి కోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని తీర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. శ్రీకాళహస్తి %-% తడ మార్గంలో రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల వరదతో స్వర్ణముఖి నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. తిరుమల కనుమ రహదారుల్లో టీటీడీ అప్రమత్తమైంది. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీవారి పాదాలు, ఆకాశగంగకు భక్తులు వెళ్లకుండా నిలిపివేశారు. వర్షాల కారణంగా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. బుధవారం ఉదయం తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. స్వల్పంగా రోడ్డుపైకి బండరాళ్లు వచ్చిపడ్డాయి. జేసీబీల ద్వారా బండరాళ్లను సిబ్బంది తొలగించారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా టీటీ ముందస్తు చర్యలు చేపట్టింది. మరోవైపు ఏపీలోని ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి.

## సమ్మక్క సారక్కలను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అటవీ శాఖ, దేవదాయ ధర్మాదాయ శాఖామాత్యులు మంత్రి కొండా సురేఖ ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సమ్మక్క సారమ్మలను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ- కొండా మురళీధర్ రావు దంపతులతో పాటు వారి కుమార్తె సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో పాటు పలువురు దర్శించుకున్నారు. వనదేవతలకు కుటుంబ సభ్యులతో కలిసి నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన తర్వాత సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించారు. అనంతరం వనదేవతల వద్ద పూజారులు మంత్రి కొండా సురేఖకు అమ్మవారి చీర, పసుపు కుంకుమలను అందించారు. ఈ తరుణంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతంగా చేపట్టిందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. అటవీశాఖగా తాను, గిరిజన బిడ్డగా మంత్రి సీతక్క వనదేవతల ప్రాంతం అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం నిత్యం కృషిచేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కుల దేవతల అయిన సమ్మక్క సారక్కలను ప్రతి సంవత్సరం దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆమె అన్నారు. ఇలా అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి , కష్టాలను గట్టెక్కాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రధాత అయిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి సమ్మక్క సారలమ్మలు శక్తి సామర్థ్యాలు వారికి ప్రసాదించాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

## ఉద్యోగాల కల్పనపై ఏపీ ప్రభుత్వం ఫోకస్

### కొత్త ఎంఎస్ఎంఈ పాలసీకి ప్రభుత్వం ఆమోదం

### చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు సుముఖం

### క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలకు ఆమోదం

### ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సంవత్సరానికి 20 లక్షల ఉద్యోగులు ఇస్తామన్నది.. ఏపీ కూటమి ప్రభుత్వ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీల్లో ఒకటి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అయిపోవడంతో.. ఉద్యోగాల సంగతేంటి అని యువత ప్రశ్నించడం మొదలుపెట్టింది. దాంతో అలర్ట్ అయిన ప్రభుత్వం ఉద్యోగాల కల్పనపై ఎక్కువ ఫోకస్ పెడుతోంది. అందులో భాగంగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో.. దీనిపైనే ప్రధానంగా చర్చించింది.సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్త %మీావీజు% పాలసీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఏపీలో భారీ సంఖ్యలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలకు ఆమోదం తెలపడంతో.. ఆ రంగాల్లో ఎక్కువగా కంపెనీలూ, స్టార్టప్‌లూ వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే.. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామిక వేత్త అనే అంశంతో ప్రభుత్వం పారిశ్రామిక పాలసీని రూపొందించింది. అందువల్ల ప్రతీ ఇంట్లోనూ ఉండేవారు పారిశ్రామిక వేత్తగా ఎదిగితే, వారే నలుగురికీ ఉద్యోగాలు ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడంతోపాటూ.. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.సీఎం చంద్రబాబు మొదటి నుంచి క్లీన్ ఎనర్జీ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు అమల్లో ఉన్న క్లీన్ ఎనర్జీ విధానాలను ఏపీలోనూ అమలు చెయ్యాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. అందువల్ల 2029 వరకూ ఇలాంటి స్టార్టప్‌లు పెరిగే ఛాన్స్ ఉంది. ఇంకా.. నిరుద్యోగులకు భృతి ఇచ్చే అవసరం లేకుండా.. డైరెక్టుగా ఉద్యోగాలే లభించేలా చెయ్యాలని ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. అందువల్ల ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో కల్పించేలా 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0 ఉంది. ఇకపై ఏపీలో ఉద్యోగాలు పెద్ద సంఖ్యలో వస్తాయి అనుకోవచ్చు. ఐతే.. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కీలక అంశంగా ఉంది. చాలా మంది డిగ్రీలు పొందుతున్నా, వారిలో కంపెనీలకు కావాల్సిన స్కిల్స్ ఉండట్లేదనే వాదన ఉంది.

## దేశవ్యాప్తంగా 9 మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

### కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** హైరిస్క్ జాబితాలో ఉన్న 9 మంది వీఐపీలకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ) కమాండోలను విత్ డ్రా చేసుకుని వారి స్థానంలో సీఆర్‌పీఎఫ్ కమాండోలకు బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన తాజా బెటాలియన్‌ను కూడా మంజూరు చేసింది. ఇటీవల పార్లమెంట్ సెక్యూరిటీ విధుల నుంచి ఉపసంహరించుకోబడిన సీఆర్‌పీఎఫ్-వీఐపీ సెక్యూరిటీ వింగ్‌ని ప్రముఖుల భద్రత కోసం వినియోగించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్ఎస్‌జీ 'బ్లాక్ క్యాట్' కమాండోల భద్రతలో 9 మంది వీఐపీలు ఉన్నారు. వీరందరికి కూడా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)తో భద్రత కల్పిస్తారు. ఈ తరహా "జెడ్ ప్లస్" కేటగిరీలో ఉన్నవారిలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ మాజీ సీఎం మరియు బీఎస్పీ అధినేత్రి మాయవతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీనియర్ బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ, కేంద్ర షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188



# డకెట్ సెంచరీ

## ముల్తాన్ టెస్టు

ముల్తాన్: పాకిస్థాన్ పర్యటనలో ఇంగ్లండ్ జోరు కొనసాగుతోంది. ముల్తాన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్‌ను 366 పరుగులకే కట్టడి చేసిన బెన్ స్టోక్స్ సేన.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 53 ఓవర్లలోనే 6 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసింది. ఓపెనర్ బెన్ డకెట్ (114) శతకంతో చెలరేగగా జో రూట్ (34) రాణించాడు. అయితే రెండో రోజు చివరి సెషన్‌లో మరో 10 ఓవర్లు అయితే ఆట ముగుస్తుందనగా ఇంగ్లీష్ జట్టు వెంటవెంటనే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. స్పిన్నర్ సాజిద్ ఖాన్.. రూట్, బ్రూక్ (9), బెన్ స్టోక్స్ (1), డకెట్‌ను ఔట్ చేసి పర్యాటక జట్టును కష్టాల్లోకి నెట్టాడు.



# అఖిల్‌కు కాంస్యం

## ఐఎస్‌ఎస్‌ఎఫ్ వరల్డ్ కప్

ఢిల్లీ: ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్‌ఎస్‌ఎఫ్) వరల్డ్‌కప్ ఫైనల్- 2024లో భారత షూటర్ అఖిల్ శ్యోరనా కాంస్యం గెలిచాడు. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో అఖిల్.. బుధవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేసి కాంస్యం సొంతం చేసుకున్నాడు. గతేడాది ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన అతడు.. తాజాగా కాంస్యంతో సరిపెట్టుకున్నాడు.

# త్రిసా-గాయత్రి జోడీ ఓటమి



ఓడెన్స్: డెన్మార్క్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో రెండో రోజూ భారత్‌కు నిరాశజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా(మలేషియా) చేతిలో పోరాడి ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కి రెడ్డి జంట.. 22-20, 19-21, 22-24తో కెవిన్ లీ, ఎలియానా ఝంగ్ (కెనడా) చేతిలో ఓటమి పాలయ్యింది.

# భారత నెట్‌బాల్ కోచ్‌గా విక్రమాదిత్య



హైదరాబాద్, ఆట ప్రతినిధి: బెంగళూరు వేదికగా జరగనున్న 13వ మహిళల ఏషియన్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పోటీపడే భారత జట్టుకు మహబూబ్‌నగర్‌కు చెందిన విక్రమాదిత్యరెడ్డి కోచ్‌గా ఎంపికయ్యాడు. రాష్ట్ర నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్న విక్రమాదిత్య..జాతీయ జట్టుకు సేవలందించనున్నాడు.

# వాన ఆగలె.. ఆట సాగలె

## భారత్, కివీస్ తొలి టెస్టు మొదటి రోజు వర్షార్పణం

## బెంగళూరులో రోజంతా వాన

## రెండో రోజూ అనుమానమే?



బెంగళూరు: భారత్, న్యూజిలాండ్ మధ్య బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా బుధవారం నుంచి మొదలు కావాల్సిన తొలి టెస్టుకు అందరూ అనుకున్నట్టుగానే వరుణుడు తీవ్ర అంతరాయం కలిగించాడు. గత రెండ్రోజులుగా బెంగళూరులో జోరుగా కురుస్తున్న వాన.. తొలి టెస్టులో టాస్ కూడా పడనివ్వకుండా అడ్డుకుంది. ఉదయం నుంచి సాయంత్రం దాకా అక్కడ కురిసిన వర్షంతో మొదటి రోజు టాస్ పడకుండానే ఆట రద్దైంది. ఎడతెరిపి లేని వర్షం కారణంగా మ్యాచ్ చూద్దామని వచ్చిన ప్రేక్షకులకు నిరాశే ఎదురైంది. బెంగళూరుకు గురువారమూ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రెండో రోజూ ఆట సాగడం అనుమానంగానే ఉంది.

**రోజంతా అదే కథ..**

మంగళవారం ఉదయం నుంచే బెంగళూరులో వరుణుడు తన ప్రతాపం చూపించాడు. ఉదయం 10:30 గంటలకు వరుణుడు కొద్దిసేపు తెరిపినిచ్చినా మరో అరగంటకు అదే కథ పునరావృతమైంది. తొలి సెషన్ ముగిశాక మరోసారి వాన ఆగడంతో గ్రౌండ్ సిబ్బంది ప్రధాన పిచ్‌పై కవర్లను తొలిగించే యత్నం చేశారు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు మ్యాచ్ నిర్వాహకులు ఔట్ ఫీల్డ్‌ను పరిశీలించేందుకు వచ్చి కాసేపు మైదానం అంతా కలియతిరిగారు. ఇదే సమయంలో కోహ్లీ, జైస్వాల్ మైదానంలోకి వచ్చి ప్రేక్షకులకు అభివాదం చేశారు. కానీ కొద్దిసేపటికే మళ్లీ కుండపోత వర్షం కురవడంతో మధ్యాహ్నం 2.34 గంటలకు తొలి రోజు ఆటను రద్దుచేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. వర్షం కురవకుంటే మైదానాన్ని ఆరబెట్టేందుకు చిన్నస్వామిలో అత్యాధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నప్పటికీ వరుణుడు పదే పదే అంతరాయం కలిగించడంతో తొలి రోజు ఆట సాగలేదు.

**రెండో రోజు ఆట సమయంలో మార్పులు**

తొలి రోజు ఆట వర్షార్పణమైన నేపథ్యంలో రెండో రోజు 15 నిమిషాల ముందే మ్యాచ్ ఆరంభం కానుంది. వరుణుడు కరుణిస్తే ఉదయం 8.45 గంటలకు టాస్ వేయనుండగా తొలి సెషన్ 9.15 నుంచి 11.30 వరకు సాగనుంది. రెండో సెషన్ మధ్యాహ్నం 12.10 గంటలకు మొదలై 2.45 దాకా ఉండనుంది. మూడో సెషన్‌ను మధ్యాహ్నం 2.45 నుంచి సాయంత్రం 4.45 దాకా ఆడించనున్నారు.



# యాషెస్ సిరీస్ షెడ్యూల్ విడుదల

సిడ్నీ: ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగే చారిత్రక యాషెస్ టెస్టు సిరీస్ తదుపరి ఎడిషన్ (2025-26)కు సంబంధించిన షెడ్యూల్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ) ప్రకటించింది. వచ్చే ఏడాది నవంబర్ 21 నుంచి జనవరి 8 దాకా ఈ సిరీస్ జరగనుంది. నవంబర్ 21-25న జరిగే తొలి టెస్టుకు పెర్త్ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. యాషెస్ టెస్టు సిరీస్ ప్రారంభ మ్యాచ్‌కు వేదికగా వ్యవహరించనుండటం పెర్త్‌కు నాలుగు దశాబ్దాల తర్వాత ఇదే ప్రథమం. గబ్బా (రెండో), అడిలైడ్(మూడో), మెల్‌బోర్న్ (నాల్గో), సిడ్నీ(ఐదో) సిరీస్‌కు ఆతిథ్యమిస్తున్నాయి.

గచ్చిబౌలిలో గానాబజానా 'ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు..యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు..స్టేడియాల్లో క్రీడాటోర్నీలు తప్పా మిగతా కార్యక్రమాలకు అనుమతివ్వం'. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి వల్లె వేస్తున్న మాటలివి. కానీ.. స్వయాన సీఎం చెప్పుతున్నది ఒకటైతే వాస్తవ పరిస్థితి మరోలా ఉంది.

# గచ్చిబౌలిలో గానాబజానా

## సర్కారు చెప్పేదొకటి చేసేదొకటి

## అథ్లెటిక్స్ ట్రాక్‌పైనే స్టేజీ నిర్మాణాలు

## మండిపడుతున్న క్రీడాభిమానులు

హైదరాబాద్: 'ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు..యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు..స్టేడియాల్లో క్రీడాటోర్నీలు తప్పా మిగతా కార్యక్రమాలకు అనుమతివ్వం'. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి వల్లె వేస్తున్న మాటలివి. కానీ.. స్వయాన సీఎం చెప్పుతున్నది ఒకటైతే వాస్తవ పరిస్థితి మరోలా ఉంది. నగరం నడిబొడ్డున ఉన్న ఎల్బీ స్టేడియాన్ని ఇప్పటికే పూర్తిగా ప్రభుత్వ, రాజకీయ కార్యక్రమాలకు వేదికగా మార్చిన ప్రభుత్వం..తాజాగా గచ్చిబౌలి స్టేడియాన్ని ప్రైవేట్ ఈవెంట్లకు అడ్డాగా మార్చేందుకు అడుగులు వేస్తున్నది. ఈ మధ్యే దాదాపు రూ.20 కోట్లు పెట్టి గచ్చిబౌలి ఫుట్‌బాల్ స్టేడియానికి రంగులద్దిన ప్రభుత్వం..ఇప్పుడు సంగీత విభావరి కార్యక్రమానికి పచ్చజెండా ఊపింది. టాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ 'రాక్‌స్టార్ డీఎస్పీ' పేరిట హైదరాబాద్‌లో లైవ్ కన్సర్ట్‌ను ఈనెల 19న అట్టహాసంగా నిర్వహించబోతున్నారు. ఇందుకోసం ఇప్పటికే గచ్చిబౌలి ఫుట్‌బాల్ స్టేడియంలో పనులు హడావుడిగా జరుగుతున్నాయి. అథ్లెట్లు ప్రాక్టీస్ చేసే సింథటిక్ ట్రాక్‌పైనే స్టేజి నిర్మాణం చేస్తున్నారు. ఇందుకు పెద్ద పెద్ద గుంతలు తవ్వుతున్నారు. ఇది వరకే ఆధ్వానస్థితిలో ఉన్న ట్రాక్‌పై ఇలాంటి నిర్మాణాలు చేయడంతో పూర్తిగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని అథ్లెట్లు ఓవైపు ఆందోళన చెందుతున్నారు. క్రీడాటోర్నీలు జరుగాల్సిన స్టేడియంలో సంగీత కార్యక్రమాలు ఏంటని క్రీడాభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యే 'సీఎం కప్' ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటాలను ఈ సందర్భంగా గుర్తుకు తెస్తున్నారు. చెప్పేదొకటైతే.. చేసేదొకటా అన్న రీతిలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరును విమర్శిస్తున్నారు. నగరంలో ఇప్పటికే డీజేలపై నిషేధం కొనసాగుతున్న వేళ..దీనికి ఎలా అనుమతిచ్చారని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు.



## జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర..

### పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసింది

### కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని.. సకాలంలో ఇంజెక్షన్ తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత పగిలిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, నీటి సరఫరా నిరాంతరాయంగా ఆప్ ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు. ఇక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖను ఆప్ కార్యకర్తలు అక్టోబర్ 29 వరకు 70 నియోజకవర్గాల్లోని ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. మరోసారి అధికారం కోసం ప్రణాళికలు రచిచూస్తోంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి తీహార్ జైల్లో పెట్టారు. ఆరు నెలల తర్వాత సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఇంటికి వచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో అతిషిని ముఖ్యమంత్రిని చేశారు.

# రెండు దేశాల సంబంధాల్లో పీటముడి

## ఉగ్రవాదం ఎగదోస్తున్నందుకే అని గుర్తించండి

## పాక్‌కు చురకలు వేసిన విదేశాంగ మంత్రి జయశంకర్



**ఇస్లామాబాద్, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటు వాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్‌సీఓ స్పందించాలని అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్‌లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు.

## ఏఐ ద్వారా సీవీని రూపొందించిన నిరుద్యోగి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** చాట్-జీపీటీ అనేక విధాలుగా ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి లేకపోతే చెడు పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఢిల్లీకి చెందిన ఒక సీఈవో తన పోస్టలలో.. చాట్‌జీపీటీ సహాయంతో వ్రాసిన తర్వాత కూడా ప్రూఫ్ రీడింగ్ ఎందుకు అంత ముఖ్యమైనదో ఉదాహరణతో ప్రజలకు వివరించారు. ఎంట్రేజ్ సంస్థ సీఈఓ అనన్య నారంగ్ ఉద్యోగ దరఖాస్తుదారుకి చెందిన కవర్ లెటర్ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేసి, అందులోని ఓ తప్పుడు హైలైట్ చేశారు. ఇది వినియోగదారులను షాక్‌కు గురి చేసింది. స్క్రీన్ షాట్ చూస్తుంటే బహుశా అప్లికేషన్ పంపే వ్యక్తి తొందరపడి కవర్ లెటర్ ను సరిగ్గా చదవకుండా కాపీ పేస్ట్ చేసి ఉంటాడని తెలుస్తోంది. స్క్రీన్‌షాట్‌లో కవర్ లెటర్‌లో వ్యక్తిగత సమాచారం స్థానంలో టెంప్లేట్ ప్లేస్‌హోల్డర్‌లు ఉన్నాయి. ఈ లేఖ కంటెంట్ సంబంధిత స్థానం కోసం పంపబడింది. చాలా చోట్ల, వ్యక్తిగత సమాచారానికి బదులుగా, టెంప్లేట్‌లు మాత్రమే కనిపిస్తున్నాయి.అభ్యర్థి చాట్‌జీపీటీ సాయంతో తన సీవీని ఆసక్తికరంగా రూపొందించి కంపెనీకి పంపించాడు. ఈ దరఖాస్తును చూసిన ఎంట్రేజ్ సంస్థ సీఈఓ అనన్య నారంగ్‌కు కంగుతిన్నారు. సాధారణంగా, "చాట్‌జీపీటీకి ఫలానా ఉద్యోగం కోసం దరఖాస్తు రూపొందించు" అని చెబితే, ఆ ఏఐ ప్లాట్‌ఫామ్ సంబంధిత టెంప్లేట్‌ను చిటికెలో తయారుచేస్తుంది. అయితే, అభ్యర్థి చాట్‌జీపీటీ రూపొందించిన అప్లికేషన్‌ను కంపెనీకి పంపించాడని ఆమె గమనించారు. అందులో నైపుణ్యాలు, అనుభవం వంటి విషయాలను చూసి ఆమె ఆశ్చర్యపోయారు. దరఖాస్తు కోసం అభ్యర్థి చాట్‌జీపీటీని ఉపయోగించాడనే విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఈ విషయానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను ఆమె 'ఎక్స్' వేదికపై పోస్ట్ చేశారు. నిరుద్యోగం ఉందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు" అంటూ ఆమె తన వ్యాఖ్యలు జోడించారు. "ఇలాంటి ఉద్యోగ దరఖాస్తులపై ఎలా స్పందించాలి?" అని ఎక్స్ వేదికలో సలహాలు అడిగారు. "చాలామంది అభ్యర్థుల మాదిరిగా ఈ వ్యక్తి కూడా చాట్‌జీపీటీ సాయంతో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే, పంపేముందు మరోసారి దాన్ని చదవలేదు" అని ఆమె అసహనం వ్యక్తం చేశారు. అంతే కాకుండా.. ఆమె పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. చాట్‌జీపీటీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటి దరఖాస్తులు సాధారణమైపోయాయని కొందరు రిక్రూటర్లు వెల్లడించారు.

## విమానాల్లో స్కై మార్షల్స్ సంఖ్య పెంపు..

### నకిలీ బాంబు బెదిరింపులపై కీలక నిర్ణయం..!

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** గత మూడు రోజులుగా భారతీయ విమానసంస్థలు నకిలీ బాంబు బెదిరింపుల్ని ఎదుర్కొంటున్నాయి. సోమవారం నుంచి ఈ రోజు బుధవారం వరకు మొత్తం 12 విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ రోజు ముంబై నుంచి ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానానికి, ఢిల్లీ నుంచి బెంగళూర్ వెళ్తున్న ఆకాస విమానానికి బాంబు ఉందంటూ బెదిరింపు సందేశాలు వచ్చాయి. మంగళవారం ఢిల్లీ-చికాగో ఎయిరిండియా విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో విమానాన్ని కెనడాలోని ఓ మారుమూల విమానాశ్రయంలో ల్యాండ్ చేసి, తనిఖీలు నిర్వహించాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో ఈ రోజు కేంద్ర పౌరవిమానయాన అధికారులు అత్యున్న సమావేశం నిర్వహించారు. మంత్రిత్వ శాఖ, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ, హోం మంత్రిత్వ శాఖ అధికారులు భేటీలో పాల్గొన్నారు. సమాచారం ప్రకారం.. సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ ఈ బూటకపు కాలర్లను గుర్తించి వీరిని 'నో ఫ్లై' జాబితాలో చేర్చేందుకు సమాయత్తమవుతోంది. ఇదే విధంగా విమానాల్లో ఎయిర్ మార్షల్స్ సంఖ్యను రెట్టింపు చేయడంపై కూడా చర్చ జరుగుతోంది. ఎన్ఎస్‌జీ కమాండో యూనిట్ ఎయిర్ మార్షల్స్‌ని ప్రధానంగా అంతర్జాతీయ మార్గాలు, దేశీయంగా సున్నితమైన మార్గాల్లో మోహరించనున్నారు. స్కై మార్షల్స్ సాధారణ ప్రయాణికుల వలే విమానంలో ప్రయాణించే సాయుధ భద్రతా అధికారులు. బాంబు బెదిరింపులపై నివేదిక సమర్పించాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ), ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి)లను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించినట్లు తెలుస్తోంది. భారతదేశ విమానరంగానికి చెడ్డపేరు తెచ్చేందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని తెలుస్తోంది.

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

### అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు

### మేయర్ సహా 15 మంది మృతి

**లెబనాన్, (క్రైమ్ మిర్రర్):** లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటీహ్‌లోని మునిసిపాలిటీ భవనాలపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. మేయర్‌తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశామని.. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది.ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. హిజ్బుల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు.

# తప్పుడు కేసులతో భయపడేది లేదు

### పైత్యంతో నాపై వార్తలు రాస్తున్నారు

### లుకౌట్ నోటీసులపై వైసీపీ నేత సజ్జల



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** లుకౌట్ నోటీసులపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి స్పందించారు. విదేశాల నుంచి వస్తుంటే ఏపీ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు ఇచ్చారని అసత్య ప్రచారం చేస్తున్నారు.. తప్పు చేసి నేను తప్పించుకునే ప్రయత్నం చేశారని పైత్యంతో వార్తలు రాస్తున్నారని సజ్జల ఆరోపించారు. కుటుంబంతో ఈ నెల 7న ఢిల్లీ నుంచి వెళ్ళాను.. తిరిగి 14న ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో దిగి విజయవాడ వచ్చేందుకు సిద్ధం అవుతుండగా ఆపారని తెలిపారు. గుంటూరు ఎస్పీ నుంచి లోక్ వచ్చిందని చెప్పారు.. రీజన్ మాత్రం చెప్పలేదన్నారు. లుక్ ఔట్ నోటీసు అనేది వెళ్ళేటపుడు చేయాల్సి ఉంటుంది.. ఇక్కడ పోలీసులతో మాట్లాడాను.. హైకోర్టులో కేసు నడుస్తోందని ఈలోపు తొందరపాటు చర్యలు వద్దని ఆదేశాలు ఉన్నాయని చెప్పానని సజ్జల పేర్కొన్నారు. రూల్స్ పాటించాల్సి ఉన్నప్పటికీ వాటిని ఇక్కడ పాటించటం లేదు.. కోర్టు ద్వారా తాను ముందుకు వెళ్తానని సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. 10-10-2024లో లుక్ ఔట్ నోటీసు ఇచ్చారు.. తాను ఏడో తేదీ వెళ్లిన తర్వాత నోటీసు సిద్ధం చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్ మాదిరి పారిపోము.. చంద్రబాబు, అచ్చెన్నాయుడు, ధూళిపాళ్ల వంటి నేతలపై కేసులు పెట్టిన చర్యలు విచారణ చేశాం.. తప్పుడు కేసులు పెట్టినంత మాత్రాన భయపడేది లేదని సజ్జల తెలిపారు. ఏపీలో ప్రభుత్వం ఉందా..? అరాచకానికి హద్దు అనేది లేదా.. రెడ్ బుక్ కంటే వరస్ట్?గా నడుస్తోందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును జగన్ కక్ష పూరితంగా అరెస్టు చేయలేదు.. సిట్ నివేదిక ఆధారంగా మాత్రమే అరెస్టు జరిగింది అనేది ఈడీ చర్యలతో స్పష్టం అయిందని సజ్జల తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబును కక్ష పూరితంగా అరెస్టు చేయలేదు.. విచారణ జరిపి చేశారన్నారు. ముంబై నటి కేసులో కూడా స్టేట్‌మెంట్ రికార్డు కావాలని రికార్డు చేసి అరెస్టులు కేసులు పెడుతున్నారని సజ్జల తెలిపారు. మరోవైపు.. టీడీపీ ఆఫీసు కేసులో కూడా ఇలానే తన పేరు నమోదు చేశారన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో కూడా కావాలని ప్లానింగ్ ప్రకారం రెచ్చగొట్టి చేసినట్టు అనిపిస్తుంది.. ఒకవైపు అరెస్టులు చేస్తుంటే మరోవైపు సీఐడీకి కేసు అప్పగించారని పేర్కొన్నారు. కార్యకర్తల మొదలు జగన్ సహా తప్పుడు కేసులు పెట్టడం జరుగుతోంది.. ఎన్నికల హామీలు వదిలేసి మేం ఏం చేయమనే నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్టు అనిపిస్తోందని ఆరోపించారు. వేధింపులు మాత్రం తీవ్ర స్థాయికి తీసుకువెళ్తున్నారని సజ్జల రామకృష్ణా రెడ్డి వ్యాఖ్యానించారు.



## ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

### పంజాబ్, హర్యాణా ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్!

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో రోజు రోజుకీ వాయు కాలుష్యం పెరిగిపోతోంది. ముఖ్యంగా చలికాలంలో ఎయిర్ క్వాలిటీ లెవెల్స్ దారుణ స్థితికి పడిపోతున్నాయి. ఈ సమస్యపై సుప్రీం కోర్టు బుధవారం సీరియస్ అయింది. రాజధానిలో గాలి కాలుష్యానికి ముఖ్యకారణం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వమే నిర్లక్ష్యమని మండిపడింది. ఇంత తీవ్ర సమస్య ఉంటే ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా?.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతారా? అని దేశ అత్యున్నత ఢిల్లీ పొరుగు రాష్ట్రాల తీరును ఎండగట్టింది. పంజాబ్‌లోని రైతులు పంట ఎండు గడ్డి (మొద్దు)ని కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోందని గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ నిపుణులు చెబుతున్నా.. ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవలేదో? అర్థం కావడం లేదని సుప్రీం కోర్టు త్రిసభ్యధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.ముగ్గురు న్యాయమూర్తులు.. జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎ జి మసీహ్, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలోని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సిఎక్యూఎం) అధికారులని ఢిల్లీ వాయు కాలుష్యానికి బాధ్యులుగా చేసింది. "హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలో పంట ఎండు గడ్డి కాల్చడంపై నిషేధం ఉన్నా రైతులు నియమాలను పాటించకపోతే వారిని ఎందుకు శిక్షించలేదు? హర్యాణాలో అయితే 2021 నుంచి ఇప్పటి వరకు కేవలం 200 మందిపై నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు. అది కూడా ఏదో చిన్న ఫైన్ విధించి చేతులు దులుపుకున్నారు. అసలు అధికారులు పనిచేస్తున్నారా?. హర్యాణా, పంజాబ్ ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలు పాటించవా?.. పాటించకపోతే తాము ఏమీ చేయలేమని చెప్పాలి? ఆ తరువాత మేము చర్యలు తీసుకుంటాం.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

### థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకు

### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకెళు న్నామన్నారు. ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చాం. పర్యాటక, ఐటీ, వర్చువల్ వర్కింగ్ పాలసీలు తీసుకువస్తాం. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో వెళ్తున్నాం. ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి. యువత భవిష్యత్తులో పెనుమార్పులు తెస్తాయని సీఎం వివరించారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఐదు జోన్లలో (విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ లేదా గుంటూరు, అనంతపురం) ఐదు ఇన్నోవేషన్ రతన్ టాటా హబ్‌లు వస్తాయి. ఆధునిక టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం. కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. నాలెడ్జ్ ఎకానమీకి ఏపీ ఇన్నోవేషన్ హబ్‌గా మారాలి. కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వొచ్చని చెప్పింది ఎన్టీఆర్. అది చేసి చూపించింది తెలుగుదేశం పార్టీ. నదుల అనుసంధానంతోనే ఏపీ అభివృద్ధి. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునర్ నిర్మించాల్సి ఉంది. భారీగా విదేశీ పెట్టుబడులు తీసుకురావాల్సి ఉంది. ఆదాయం పెంచి ప్రజలకు పంచాలన్నదే మా నినాదం. ఆక్వా కల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారవుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. ఫుడ్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ మారుతుంది. దేశంలో తొలిసారిగా పరిశ్రమల డీకార్బనైజేషన్‌ను ప్రోత్సహిస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# రిలీజ్‌కు రెడీ అయిన మట్కా.. కౌంట్‌డౌన్ పోస్టర్ రిలీజ్



వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'మట్కా'. కరుణ కుమార్ దర్శకుడు. చిత్రీకరణ పూర్తయింది. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచార పర్వంలో వేగాన్ని పెంచారు. మంగళవారం 30డేస్ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'వయొలెన్స్ విత్ విజన్' అనే క్యాప్షన్‌తో ఉన్న ఈ పోస్టర్‌లో వరుణ్‌తేజ్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం దేశంలో సంచలనం సృష్టించిన యథార్థ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, వరుణ్‌తేజ్ నాలుగు గెటప్స్‌లో కనిపిస్తారని, ఓ సాధారణ యువకుడు అత్యంత బలమైన శక్తిగా ఎదిగిన వైనాన్ని ఈ సినిమాలో చూపిస్తున్నామని మేకర్స్ తెలిపారు. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఏ.కిషోర్ కుమార్, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాతలు: విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్.



# కెరీర్ ప్రారంభంలో అనేక ఒడిదుడుకులు

## ప్రభాస్ మూవీలో నా బదులు కాజల్ ఎంపిక

### అలనాటి విషయాలను పంచుకున్న నటి రకుల్

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను ఢిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి ఢిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్- కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా అని రకుల్ చెప్పారు.గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను.



# ఆ ఇంట్లో తెలియని శక్తి ఉంది

నాలుగేళ్ల క్రితం ముంబయిలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నారు బాలీవుడ్ హీరో సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్. వ్యక్తిగత, కెరీర్‌పరమైన కారణాల వల్ల తీవ్రమైన డిప్రెషన్‌తో ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారని పోలీసులు నిర్ధారించారు. ఆత్మహత్య ఉదంతం తర్వాత సుశాంత్ ఇంటిని కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకురాలేదు. దాదాపు నాలుగేళ్ల పాటు ఖాళీగా ఉన్న ఆ నివాసాన్ని ఈ మధ్యే కొనుగోలు చేసింది కథానాయిక అదాశర్మ. ఇంటిని పూర్తిగా రీమోడలింగ్ చేసి ఇటీవల కుటుంబంతో సహా అక్కడకు షిఫ్ట్ అయింది. ఈ నేపథ్యంలో సుశాంత్ ఇంటిని గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది అదాశర్మ. కేవలం పబ్లిసిటీ కోసమే తాను ఆ ఇల్లును కొన్నాననే ఆరోపణలను ఖండించింది. సుశాంత్ ఇల్లు తనకు ఎంతగానో నచ్చిందని, అక్కడ అడుగుపెట్టగానే పాజిటివ్‌గా అనిపించిందని, ఏదో తెలియని శక్తి ఇంట్లో ఉందనే భావన కలిగిందని చెప్పింది. 'ఇంటిని మొత్తం రీమోడలింగ్ చేశా. మొదటి అంతస్తుని గుడిగా మార్చాను. టెర్రస్‌పై గార్డెన్ పెంచుతున్నా. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడే ఉంటున్నా' అని అదాశర్మ తెలిపింది.

# సందీప్ కిషన్ హీరోగా మజాకా


ఈ మధ్యన రవితేజ వరుస చిత్రాలు విడుదలైనా ఏదీ సరిగ్గా విజయం సాధించలేదు. 'ధమాకా' ఒక్కటే హిట్‌గా నిలిచి వంద కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నక్కిన త్రినాధరావు పై టాలీవుడ్‌లో హీరోలకు నమ్మకం పెరిగింది. ఇప్పుడు ఆయన 'మజాకా' సినిమా తీస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'మజాకా' తరవాత నక్కిన త్రినాధరావు రవితేజతో ఓ మరో సినిమా చేయబోతున్నట్టు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అందుకు సంబంధించిన కథ కూడా సిద్ధం చేసుకొన్నట్టు సమాచారం. 'ధమా?కా' విడుదలైన వెంటనే నక్కిన త్రినాధరావుతో మరో సినిమా చేయడానికి రవితేజ ఆసక్తి చూపించారు. అయితే.. రవితేజ చేతిలో అప్పటికే చాలా సినిమాలున్నాయి. మరోవైపు నక్కిన త్రినాథరావు కూడా వేరే నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకొన్నారు. అందుకే రవితేజతో సినిమా కాస్త ఆలస్యమైంది. అయితే 'మజాకా' పూర్తయిన వెంటనే రవితేజతో సినిమా ఉండబోతోందని ఇన్ సైడ్ వర్గాలు నుంచి సమాచారం. 'ధమాకా' సమయంలోనే రవితేజకు మరో లైన్ చెప్పి 'ఓకే' చేయించుకొన్నాడు నక్కిన. 'మజాకా' పనులు ఓ వైపు జరుగుతున్నా, మరో రైటింగ్ టీమ్ తో రవితేజ కథపై చర్చలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.



# కంగువా డబ్బింగ్‌లో ఏఐ ఉపయోగం

## నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఆసక్తికర విషయం వెల్లడి

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా' శివ దర్శకత్వంలో రూపొందుతుంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నారు. తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తి చేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు. త్రీడీలోనూ అలరించనున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పఠానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.